
కథా ప్రియదర్శిని
పి.ఎస్.నారాయణ

# కీరవాణి

పి.ఎస్.నారాయణ

---

## నవల

# కీరవాణి

## (నవల)

**ఆంధ్రజ్యోతి**

సచిత్ర వారపత్రిక నిర్వహించిన 'నవలా ప్రియదర్శిని'
నవలల పోటీలో బహుమతి పొంది
14.05.1976 నుండి 11.06.1976 వరకు
ధారావాహికంగా ప్రచురింపబడింది.
తరువాత నవభారత్ బుక్‌హౌస్, విజయవాడ వారిచే
1976లో పుస్తకరూపంలో ప్రచురించబడింది.

**వెల:రు. 70**

గమనిక

ఈ నవలలోని పాత్రలు, సంఘటనలు–
అన్నీ కల్పితాలు, ఎవర్నీ ఉద్దేశించినవి కావు.
ఎక్కడయినా పోలికలు, సామ్యాలూ
కనిపించినా అవి యాదృచ్ఛికమే.

–రచయిత

# కీరవాణి

"రవిబాబూ! నీకు ఉద్యోగం ఇచ్చాం... వెంటనే వచ్చి జేరవచ్చు!" అంటూ ఓ కంపెనీనుండి వచ్చిన ఆర్డర్స్‌ని పుచ్చుకుని రాత్రిపూట పెట్టె, బెడ్డింగ్‌తో విజయవాడలో హైద్రాబాద్ రైలు ఎక్కాడు రవిబాబు.

రైలు కదిలేటంతవరకూ తలుపు దగ్గరే నిలబడ్డాడు.

అతడిని పంపటానికి వచ్చిన అక్క శకుంతల, బావ, వాళ్ళ కూతురు రాధ ప్లాట్‌ఫాం మీద నిలబడివున్నారు.

ప్రతిమాటకూ ముందు అక్క కంటిలో తిరుగుతున్న నీరు చూస్తుంటే ఆవిడ ఇష్టానికి వ్యతిరేకంగా అంతదూరం వెళ్ళటానికి తను తీసుకున్న నిర్ణయంలో తొందరపాటు ఉన్నదా అని పదే పదే ఆలోచించసాగాడు. రాధ చూపులు దిగులుగా ఉన్నాయి.

నిజమే. చిన్నప్పుడు తల్లీ తండ్రీ పోగా తానే అన్నీ అయి పెంచి పెద్దచేసిన ఆమెకు దూరంగా వెళ్ళటం తనకూ బాధగానే ఉన్నది...

కానీ... ఇంత మంచి అవకాశాన్ని ఎలా వదులుకోవటం?

రాత్రి పదిగంటలయింది. రైలు కదులుతుంది అనేందుకు సూచనగా ఇంజన్ కూత వేసింది.

రైలు కదిలింది.

అక్కయ్య, బావా, రాధా చూపందినంతవరకూ చేతులూపుతూ కనబడ్డారు...

ఆ దృశ్యానికి రవిబాబు గుండె బరువెక్కింది.

రవిబాబు వెనక్కు తిరిగి, తన సీటు దగ్గరకు వచ్చాడు. సీటు మీద పెట్టిన పెట్టె తీసి పైన పెట్టాడు. బెడ్డింగ్‌కు బెల్ట్ క్రిందగా పెట్టిన పుస్తకాన్ని తీసుకుని తన సీటులో కూర్చుండేటప్పుడుగాని పరిశీలించలేదు తన ఎదురుగ్గా కూర్చున్న స్త్రీని. ఆమె పక్కగా ఓ ఐదేళ్ళ పిల్లవాడున్నాడు... ఇంకాస్త అవతలగా ఇంకో సంసారం... అరవ్వాళ్ళలా ఉన్నారు... పిల్లలు గోలగోలగా మాట్లాడుకుంటున్నారు.

రవిబాబును ఆమె రూపం ఎంతగానో ఆకర్షించింది. ఎర్రటి ముఖం... పెద్దపెద్ద కళ్ళు... ఏ చిత్రకారుడూ అంత అందమైన ముఖాన్ని గీయలేడేమో ననిపించేలా వున్నది... కాని... ఎందుకనో ముఖం బోసిగా వున్నది.

ఆమె ఏదో పుస్తకం చదువుతున్నది కానీ, పిల్లవాడు చదవనీయటంలేదు. తన అర్థంలేని ప్రశ్నలతో ఆమెను విసిగిస్తున్నాడు. ఆ కొండేమిటి అంటాడు. కొండమీద లైటేమిటి అంటాడు. ఆ పెట్టెలు అలా ఉన్నయ్యేం అంటాడు. అంతమంది మనుష్యులు అక్కడ ఎందుకు గుమిగూడి ఉన్నారూ అంటాడు.

ఆమె విసుక్కున్నప్పుడల్లా ఆ పిల్లవాడు బిక్కమొహం వేస్తున్నాడు.

అలాంటి క్షణాల్లో అతడిని చూస్తుంటే రవిబాబుకు జాలివేసింది. అందుకే రెండు చేతులూ చాస్తూ, “ఇటు రావోయ్... నేను చెబుతాను!...” అన్నాడు.

ఆ పిల్లవాడు రవిబాబు పిలవగానే బెట్టుసరి చేయకుండా వచ్చాడు, “వ్వాట్ అంకుల్?” అంటూ.

‘వీడెవడో పిడుగులా ఉన్నాడే!’ అనుకున్నాడు రవిబాబు.

ఆవిడ ఫక్కున నవ్వింది.

“మీరు గనుక వాడికి చనువు ఇచ్చారూ అంటే రెండు భుజాలమీదా ఎక్కి కూర్చుంటాడు... తరువాత దింపటం బ్రహ్మతరం కూడా కాదు!”

రవిబాబు ఆమె ముఖంలోకి చూసి నవ్వేసి ఊరుకున్నాడు.

"నీ పేరేంవిటి?"

"గోపి!"

"ఏం చదువుతున్నావ్?"

"క్లాస్ వన్... మరి మీరు అంకుల్?"

"ఉఁహూఁ... చదవటం లేదు... ఉద్యోగం చేస్తున్నాను!"

"ఎక్కడా?"

చెప్పాడు రవిబాబు.

యాపిల్ పండులా నున్నగా వున్న ఆ పిల్లవాడు వచ్చి ఒళ్లో కూర్చుంటే ముద్దొస్తున్నాడు.

"ఏ ఊరు వెళుతున్నావు నువ్వు?"

"మీరు...?"

"హైద్రాబాద్!"

"నేనూ అక్కడికే!

ఆమె రవిబాబు ప్రశ్నలనూ, గోపి సమాధానాలను ఓరగా చూస్తూ ఆలకిస్తున్నది.

"అరేయ్ కిందకు దిగు... ఏంవిటి ఒళ్ళోకి ఎక్కావ్?"

"ఫరవాలేదండీ... కుర్చోనీయండి!"

"నేను చెబుతున్నాను కదా... ముద్దొస్తున్నాడు కదా అని ముందు చనువిస్తే తరువాత మీరు అఘోరించాల్సి వస్తుంది గూడా!" మళ్ళీ నవ్వుతూ అన్నది.

రవిబాబు హాయిగా నవ్వాడు.

"మీరూ హైద్రాబాదేనే?" ఆమె అడిగింది.

"అవునండీ!... కొత్తగా ఓ ఫరమ్‌లో జాబ్ వచ్చింది... జాయినవటానికి వెళు తున్నాను!"

"అయితే హైద్రాబాద్‌కు కొత్తగా వస్తున్నారన్నమాట!"

"అన్నట్లే!"

"మాదీ హైద్రాబాదే... అసలు విజయవాడ అనుకోండి... నాలుగేళ్ళబట్టీ అక్కడే ఉంటున్నాం!"

ఆమె ఇక మాటలు పెంచటం ఇష్టం లేదన్నట్లుగా తల వంచుకుని పుస్తక పఠనంలో పడిపోయింది. కొన్ని క్షణాలు ఆమె ముఖంలోకే చూస్తూ కూర్చుండిపోయాడు రవిబాబు.

"వీళ్ళ నాన్నగారు ఏం చేస్తుంటారు?"

ఆమె చటుక్కున తలెత్తి రవిబాబు ముఖంలోకి విభ్రాంతిగా చూసింది.

"ఏఁవిటి మీరంటున్నది?" గొణుగుతున్నట్లుగా అడిగింది.

"గోపీ వాళ్ళ నాన్నగారు ఏం చేస్తుంటారని అడిగాను!" ఆమె ముఖంలోని మార్పుకు కించత్ ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచాడు. మరుక్షణంలోనే ఓ అనుమానమూ నల్లని మబ్బులా కళ్ళముందు తరట్లాడింది. ఎందుకా ప్రశ్న వేశానా అన్నట్లుగా తడబడ్డాడు.

"గోపీ! నాన్నగారు ఏం చేస్తుంటారో చెప్పరా!" అన్నది ముఖం పక్కకు తిప్పుకుంటూ గంభీరంగా.

గోపి తల్లి ముఖంలోకి చూశాడు. రవిబాబు ముఖంలోకి చూశాడు.

"మరేమో అంకుల్! ఇక్కడ చేస్తున్న ఉద్యోగం బాగోలేదుట... అక్కడ దేఁవుడేఁవో మరేదో పెద్ద ఉద్యోగం ఎక్కువ డబ్బులతో ఇస్తానన్నాడట... అందుకని పైకి వెళ్ళాడట!" అన్నాడు కళ్ళు పైకీ క్రిందకూ తిప్పుతూ.

అతడి అనుమానించిందే నిజమయికూర్చున్నది!

ఇదెక్కడి ఘోరం!

తరువాత తెల్లవారేటంత వరకూ మళ్ళీ ఆమె ముఖంలోకి చూడటానికే భయపడ్డాడు!

* * *

కళ్ళు మూసుకున్న అతడికి వరంగల్లు ఎప్పుడు వెళ్ళిందో తెలియదు. కాజీపేట ఎప్పుడు వెళ్ళిందో తెలియదు. ఆలేరు ఎప్పుడు వెళ్ళిందో తెలియదు. తెలివి వచ్చి తను ఎక్కడ ఉన్నాడో తెలుసుకునేటప్పటికి రవిబాబుకు తెలియని నీరసం ఆవరించింది. తలంతా బరువెక్కింది. కళ్ళు మంటలు పుడుతున్నాయి. చికాకు కలిగిస్తూ జుట్టంతా ముఖం మీద పడుతోంది.

లేచి నలువంకలా చూశాడు. ఆమె అప్పటికే లేచి కూర్చున్నది. నవ్వుతూ పలకరించింది.

"బాగా నిద్రపోయినట్లున్నారు!"

చిన్నగా నవ్వి ఊరుకున్నాడు.

రవిబాబు సూట్కేసులోని బ్రష్షూ, పేస్టూ తీసుకుని ముఖం కడుక్కుని వచ్చేటప్పటికి రైలు సికింద్రాబాద్ స్టేషన్ లోకి ప్రవేశిస్తున్నది. త్వరత్వరగా సీటు వద్దకు వెళ్ళి అన్నీ సర్దేయటం మొదలుపెట్టాడు.

అప్పటికే ఆమె ఎప్పుడు దిగుదామా అన్నట్లుగా కూర్చున్నది. గోపీకి ఇంకా నిద్రమత్తు వదలలేదు.

"నాన్నా! మామయ్యగారికి టాటా చెప్పరా!"

గోపి ఆ నిద్రమత్తులోనే, 'టాటా' అన్నట్లుగా చేయి ఊపాడు.

ఒక చేత్తో పెట్టె మరో చేత్తో బెడ్డింగ్ పట్టుకుని రవిబాబు ఆమె వెనుకగా రైలు దిగాడు.

చేతిలో బరువుల్ని ప్లాట్‌ఫాం మీద పెట్టి, 'ఆమె ఎక్కడకు వెళుతుందో' అడుగుదాం అన్నట్లుగా తలెత్తాడు.

అప్పటికే ఆమె జనంలో కలిసిపోయింది.

ఆమె వెళ్ళిన వైపే చూస్తూ నిలుచున్నాడు రవిబాబు.

కనీసం ఆమె పేరైనా అడగలేదు!

## 2

ఆబిడ్స్‌లో వున్నది ఆ ఆఫీసు.

ఎత్తుగావున్న ఆ ఆఫీసు భవనంలో పాలరాతి గచ్చుమీదగా నడుచుకుంటూ వెళ్ళి మేనేజర్ని చూశాడు రవిబాబు.

హైదరాబాద్‌లో తన జీవితం ప్రారంభమౌతోంది.

జాయినింగ్ రిపోర్టు ఇచ్చాడు.

ఇతడి సెక్షన్‌లో పదిమంది దాకా గుమాస్తాలు వున్నారు... అందులో ఇద్దరు ఆడవాళ్ళు.

అందరి పరిచయాలయిన తరువాత సీట్లో కూర్చోబోతుంటే– అమృత, లేడీ టైపిస్ట్ నవ్వుతూ త్వరత్వరగా వచ్చింది.

"రవిబాబుగారూ! మీరు అలా కూర్చోకూడదు!" అన్నది.

"ఏం?" అన్నాడు తలెత్తి ఆశ్చర్యంగా చూస్తూ.

"ఇక్కడ కొన్ని రివాజులున్నాయి... మా సెక్షన్‌కి కొత్తగా ఎవరు వచ్చినా ముందుగా మా అందరికీ 'చాయ్' ఇప్పించాలి!" అని నవ్వుతూ ముఖంమీద పడుతున్న జుట్టును సన్నని వేళ్ళతో వెనక్కు నెట్టుకోసాగింది. "సుబ్రావ్‌గారూ! ఇక మీదే ఆలస్యం... కాస్త లేచి రవిబాబుగారి దగ్గర డబ్బులు తీసుకుని ఆ ఏర్పాట్లేవో చేయండి!"

సుబ్రావ్ లేచి చొక్కా దులుపుకుంటూ రవిబాబు దగ్గరకు వచ్చాడు.

"ఎంతివ్వాలి?" అన్నాడు రవిబాబు నవ్వి.

"ముందు ఐదు రూపాయలివ్వండి!... మిగిలిన డబ్బులు తెచ్చిస్తారు సుబ్రావ్‌గారు."

ఇచ్చాడు రవిబాబు. వెళ్ళిపోయాడు సుబ్రావ్.

"ఇక నేను కూర్చోవచ్చా?" అడిగాడు చిలిపిగా అమృతనే చూస్తూ రవిబాబు.

"ఫస్టుగా... డబ్బులిచ్చేశారుగా! చాయ్ ఇచ్చిన పుణ్యం దక్కినట్లే!" అంటూ అమృత వెళ్ళి తన సీట్లో కూర్చున్నది.

తరువాత పది నిముషాలల్లోనే చాయ్ వచ్చింది. అందరూ త్రాగారు... 'థాంక్స్' చెప్పారు రవిబాబుకు.

ఆనందమూర్తి– సెక్షన్ ఇన్‌చార్జ్– రవిబాబు పక్కనే ఒక గంటసేపు కూర్చుని అతడు చేయాల్సిన పనులనన్నిటినీ వివరించి చెప్పాడు.

మధ్యాహ్నం ఒంటిగంటప్పుడు, "చూశారా మాస్టారూ! నాకు పెళ్ళయింది... అయిదుగురు పిల్లలు... మా కుటుంబంలో ఎవరికీ ఐదుగురికి తక్కువ పిల్లలు లేరు... మా యింట్లో మా నాన్నకు నేను నాలుగో వాడిని... అయిదోవాడు రైల్వేస్‌లో వున్నాడు... ఇంత పెద్ద సంసారం నాకేం నచ్చలేదు.... అందుకే 'స్టాప్' చేయించేశాను!" అన్నాడు నవ్వి కళ్ళజోడు సర్దుకుంటూ ఆనందమూర్తి.

వీళ్ళిద్దరి మాటలు వింటూనే లంచ్ టైమ్‌లో అమృత వచ్చింది.

"రవిబాబుగారూ! మీదే ఊరు?"

రవిబాబు చెప్పాడు ఓపిగ్గా ఆవిడా, ఆనందమూర్తి, మధ్యలో వచ్చి కలిసిన సుబ్రావ్‌ల అడ్డమైన ప్రశ్నలకూ.

రవిబాబు ఎంత వద్దన్నా వినకుండా వాళ్ళ ముగ్గురి టిఫిన్లలోనూ కొద్దికొద్దిగా తీసి మూతల్లో పెట్టి రవిబాబుకి ఇచ్చారు.

"చూశారా! నా ఒక్కడి మూలకంగా మీ ముగ్గురూ ఇబ్బంది పడవలసి వస్తోంది. వాకిట్లోకి వెళ్ళానంటే ఏ హోటల్ ముందు నిలుచున్నా మనకు స్వాగతమే!"

"మీ ఊరునుంచి ఎంత డబ్బు తెచ్చారేమిటి?"

"అంత డబ్బుకోసం వెనక్కుతిరిగి చూసుకోవాల్సిన అవసరం నాకు లేదు... ఒక విధంగా ఈ ఉద్యోగం చేస్తున్నానూ అంటే... మగవాణ్ణి ఉద్యోగం చేయకపోవడం భావ్యం కాదని చేస్తున్నాను!"

"అయితే ఇంకేం... రేపటినుంచి మేం టిఫిన్లు తేవటం మానేస్తాం... ఆ ఖర్చంతా మీదే!" అమృత పెద్దగా నవ్వింది.

ఆనందమూర్తి, "మీరేంవైనా చెప్పండి రవిబాబూ! ఇది హైద్రాబాద్... కొండల్ని కూడా కరిగించగల శక్తివున్నది ఈ మహా పట్టణానికి... సింపుల్‌గా టిఫిన్ తిని, కాఫీ త్రాగితే రూపాయి కరిగిపోతుంది... అదే మీ ఊళ్ళో అయితే మూడు రోజుల తరువాత కూడా చిల్లర డబ్బులు చూసుకోవచ్చు!" అన్నాడు.

"అంత ఎక్కువా ఇక్కడ?"

"అందుకే ఈ టిఫిన్ బాక్స్‌ల మోత!" అన్నాడు సుబ్రావ్.

వాళ్ళ అభిమానం, మాటల తీరు రవిబాబుని ముగ్ధుణ్ణి చేసినయి. చిన్నగా నవ్వి వూరుకున్నాడు.

"మీ మకాం ఎక్కడ?"

"హోటల్లో!" వివరాలు చెప్పాడు.

ఆనందమూర్తి ఒక్క క్షణమాగి, "మీకు అభ్యంతరం లేకపోతే మీ పెట్టె, బెడ్డింగ్ మా ఇంట్లో పడేశేయండి... స్పేర్ గది ఒకటి ఉన్నది... మనం ఎలాగూ పగటి పూట ఇంట్లో ఉండం... రాత్రిళ్ళు పడకేకదా... భోజనం హోటల్లో చేద్దురుగాని!" అన్నాడు.

"ఎందుకండీ... ఎన్నాళ్ళు? నాలుగు రోజుల్లో రూం దొరక్కపోతుందా?...

మహా అయితే ఒక పాతికయ్యేను!" రవిబాబు మొహమాటంగా నసిగాడు.

అప్పుడే బాత్ రూంలోనుంచి, చేతులు కడుక్కుని జేబురుమాలతో తుడుచుకుంటూ వస్తున్న అమృత, "ఏదో రూం అంటున్నారు!" అన్నది.

సుబ్రావ్ అందుకుని, "ఆయనకు రూం కావాలంటున్నారు!" అన్నాడు నవ్వి.

"అంతేగదా! మా మేడమీద గది ఇంకా ఖాళీగానే వున్నది రవిబాబుగారూ! వెల్‌కమ్... సాయంత్రం వచ్చి చూసుకుని, నచ్చితే రేపే గృహప్రవేశం చేసేయవచ్చు... పొద్దున్నే ఊడిపించి, కడిగించేస్తాను!"

ఆమె అలా అంటుంటే ఆనందమూర్తి అప్రసన్నంగా రవిబాబు ముఖంలోకి చూడసాగాడు.

"ఏఁవంటారు రవిబాబుగారూ!" అన్నది రెట్టిస్తున్నట్లుగా అమృత.

## 3

సాయంత్రం ఇంటికి వెళుతుండగా ఆనందమూర్తి రవిబాబును మరోసారి హెచ్చరించాడు. "మీకు అభ్యంతరం లేకపోతే మా ఇంటికి వచ్చేయండి, హోటల్‌కి మీరు అనవసరంగా డబ్బులు తగలేయటం నాకిష్టంలేదు!" అంటూ.

అసలు రవిబాబు ఆ సాయంత్రం అమృతా వాళ్ళింటికి వెళ్ళి వాళ్ళ మేడమీద ఖాళీగా వున్న గదిని చూసి వద్దామనుకున్నాడు. కాని అనుకోకుండా అమృతకు మరేదో పని తగిలింది. మూడవుతుండగా సీటు దగ్గరకు వచ్చి, "మా మిత్రుడి దగ్గరనుంచి అర్జంటుగా రమ్మంటూ ఫోను వచ్చింది. వెళుతున్నాను... మా యింటికి రేపు వెళ్దాం... వస్తా!" అంటూ హడావుడిగా వెళ్ళిపోయింది.

ఆమె వెళ్ళిన వైపే చాలా సేపు చూస్తూ ఉండిపోయాడు రవిబాబు.

చాలా కలుపుగోలు తనం గల మనిషి అమృత!

సాయంత్రం ఆఫీసునుండి బయటకు వస్తుండగానే రాధ కళ్ళముందు తిష్టవేసుకు

కూర్చున్నది. మూడు రోజుల క్రితపు రాత్రి కవ్విస్తూ మీదిమీదికి రాసాగింది. అతణ్ణి గతం తనలోకి లాక్కున్నది.

ఆ సమయాన...

పండు వెన్నెల పిండిని వెదజల్లుతున్నట్లుగా ఉన్నది.

ఆ ఊరికి రెండు మైళ్ళ దూరంలో... అటు పట్టణమూ, ఇటు పల్లె కాని– మధ్య రకపు ఊళ్ళో ఓ సినిమాహాలు ఉన్నది. దానికే వెళ్ళారు తామిద్దరూ...

చూసి బయటకు వచ్చేటప్పటికి రాత్రి పదిగంటలయింది. వెన్నెల తెల్లగా, మంచులా కురుస్తుంటే– బండిలో గడ్డి మీద పరిచిన జంపకానా మీద తనూ, రాధా కూర్చుని తిరుగు ప్రయాణం చేస్తున్నారు.

ముందు తొట్టిలో రాంవుడు కూర్చుని ఎడ్లను అదమాయిస్తున్నాడు. మువ్వల చప్పుడు, బండి చక్రాల కిరుకిరు మ్రోత... చెట్ల మీదగా తెలియని పిట్టల కూతలు, కిచకిచలు... ఉండుండి లారీల లైట్ల వెలుగు...

తనని ఆనుకుని రాధ కూర్చున్నది.

"చెప్పు రాధా!"

"ఏం చెప్పమంటావ్?"

"నేను హైద్రాబాద్‌కు వెళ్ళటం నీకిష్టమే కదూ!"

తల ఊపింది చిన్నగా, బరువుగా.

"నోటితో చెప్పాలోయ్!"

చటుక్కున తల వంచుకున్నది.

"అదేంవిటి?..." రాధను ఒళ్ళోకి లాక్కున్నాడు.

తెల్ల చీర కట్టుకున్నది. నల్ల జాకెట్టు తొడుక్కున్నది. తలలోని మల్లెలు సువాసనలు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Keeravani**

* * *